దత్తరాము, పండిత

అజీర్ణమంజరి

చెన్నపురి, 1927

Record no. 587

Dattarāma, Paṇḍita

Ajīrṇamañjari

Cennapuri, 1927

Record no. 587

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

దత్తరామ, పండిత.

అజీర్ణమంజరి / దత్తరామ పండిత ప్రణీతము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1927.

42, (4) p. ;16 cm.

Record no. 587

Dattarāma, Paṇḍita.

Ajīrṇamañjari / Dattarāma Paṇḍita praṇītamu.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1927.

42, (4) p. ;16 cm.

Record no. 587

35 mm microfilm

Image placement: IA IIA IB IIB

Date filming began:

2607

2607

శ్రీ రస్తు.

దత్తరామ పండిత ప్రణీతము.

అజీర్ణమంజరి

సాంధ్రతాత్పర్యము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1927

Printed at
the 'VAVILLA' PRESS
MADRAS—1927.

పీఠిక.

ఆయుర్వేదగ్రంథము లతివిస్తృతములై పెక్కు విషయములఁ జర్చించునవి యనేకము లున్నను, ఒక్కొక్కవిషయమును జక్కఁగ బాలబోధముగఁ దెలుపుచిన్నచిన్నగ్రంథములు తఱచుగాఁ గనఁబడవు. ఇందువలన సామాన్యవైద్యులు సులభముగ నొకరోగమును గనుఁగొని దానిచికిత్స నెఱుఁగుటకు మిగులఁ బెద్దవి యగు నష్టాంగహృదయాదులఁ జూచి విషయము బోధపడక వైద్యశాస్త్రమునందు నిరాశులుగానో విపరీతజ్ఞానము గలవారుగానో యగుట తటస్థించుచున్నది. కావున ఒక్కొక్కరోగమునకు లక్షణములును, భేదములును, చికిత్సలును దెలియఁజేయు చిన్నచిన్నగ్రంథము లున్నఁగాని యిట్టికొఱఁతఁ దీఱదని మాకుఁ దోఁచుచున్నది.

ఈవిషయమై సర్వసామాన్యముగఁ దఱచుగఁ గలుగుచుండు నజీర్ణరోగములను విరుగుడు పదార్థములచేతను, గొన్ని యౌషధయోగములచేతను,

నివారించురీతులను వర్ణించునదియగుటచే లోకోపకారకమనఁదగిన గ్రంథము

అజీర్ణమంజరి.

ఇయ్యది గ్రంథమాకృతికిఁ జిన్నదే కాని యిందలివిషయములు గొప్పవి. ఇది యాధునికుఁడగు (30 సంవత్సరముల క్రిందటనేయున్న) దత్తరామపండితునిచే రచింపఁబడినది. ఇందు మనము సాధారణముగఁ బ్రతిదినము భుజించు కాకరకాయ, చిక్కుడుకాయ, పొట్లకాయ, మామిడికాయ, అరఁటికాయ, తోఁటకూర మున్నగు కాయకూరలవలనఁ గలుగు నజీర్ణములకు సులభముగఁ జేసికొనఁదగిన చికిత్సలు చెప్పఁబడియున్నవి; విషయమును బట్టి చూడ సమంజసమే కాని కవిత్వముమాత్రము నిస్సాముగ నున్నది.

ఇట్టిచిన్న గ్రంథమును దెలుఁగునఁ బ్రకటించిన బాగుండు నని తలఁచి తేట తెల్లముగ నాంధ్ర తాత్పర్యముతో ముద్రించినారము.

ఇట్లు,
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

విషయసూచిక.

శ్రీ రస్తు.

అజీర్ణమంజరి.

శ్లో. ధన్వంతరిం ధృతకరామృతపూర్ణకుంభమ్
పీతాంబరం సకలసిద్ధసురేంద్రవంద్యమ్,
వందేఽరవిందనయనం మణిమాల్యమాయు
ర్వేదప్రవర్తక మనుస్మృతిరోగనాశమ్. 1

తా. హస్తమునందు అమృతకుంభమును ధరించినవాఁడును, పీతాంబరధారియును, సకలసిద్ధులచేతను దేవతలచేతను సేవింపఁబడువాఁడును, కమలములవంటి నేత్రములుగలవాఁడును, అనేకములగురత్నాభరణముల ధరించినవాఁడును, ఆయుర్వేదప్రవర్తకుఁడును, స్మరణమాత్రమున నఖిలజనులరోగములను బోఁగొట్టువాఁడును నగు ధన్వంతరిని నమస్కరించుచున్నాఁడను.

రాధికారమణం నత్వా శ్రీబృందావనచారిణమ్,
దత్తరామః ప్రకురుతే దివ్యార్థాజీర్ణమంజరీమ్. 2

బృందావనమునందు రాధతోఁగూడ విలాసముగఁ దిరుగు శ్రీకృష్ణుని ధ్యానించి దత్తరాముఁ డనువైద్యుఁడు లోకోపకారక మగునజీర్ణమంజరి యను గ్రంథమును రచించుచున్నాఁడు.

యత స్సర్వేషు రోగేషు హ్యజీర్ణం కారణం స్మృ
తమ్, తత స్తస్య నిదానం చ కథ్యతే పూర్వ
సమ్మతమ్. 3

అజీర్ణరోగము సర్వరోగములకుఁ గారణము. అన్నము జీర్ణము గాకున్న ననేకరోగములు మనుష్యునిశరీరమందుఁ గలుగును. కావున నజీర్ణమునకుఁ బూర్వాచార్యసమ్మతమైననిదానము జెప్పుచున్నాఁడ. అజీర్ణవ్యాధికి మందాగ్ని కారణము.

అజీర్ణరోగోత్పత్తి.

అత్యమ్బుపానా ద్విషమాశనాచ్చ సంధారణా
త్స్వప్నవిపర్యయాచ్చ, కాలేఽపి సాత్మ్యం లఘు
చాపి భుక్త మన్నం న పాకం భజతే నరస్య. 4

మిక్కిలి నీరు ద్రాగుట, వేళఁదప్పి భుజించుట, మలమూత్రముల నిరోధించుట, రాత్రి మేలుకొనుట, పగలు నిద్రించుట, తక్కువగ భుజించుట, ఈకారణములవలన మనుజున కన్నము జీర్ణముగాక యజీర్ణరోగము గలుగును.

ఈర్ష్యాభయక్రోధపరిప్లుతేన
లుబ్ధేన శుగ్దైన్యనిపీడితేన,
ప్రద్వేషయుక్తేన చ సేవ్యమాన
మన్నం న సమ్య క్పరిపాక మేతి. 5

ఈర్ష్య, భయము, క్రోధము, లోభము, శోకము, దైన్యము, వైరము ఇవి కలిగినపుడు భుజించిన యన్నము చక్కఁగా జీర్ణము గాదు.

భుక్తాన్నం పాచితం నైవ వహ్నినోదరజేన తత్,
తస్యోపరి పునర్భుక్త మజీర్ణం తం విదు ర్బుధాః.

భుజించిన యన్నము జీర్ణము గాకుండునపుడు మరల భుజించినయెడల నజీర్ణరోగము గలుగును.

అజీర్ణభేదములు.

ఆమం విదగ్ధం విష్టబ్ధం కఫపిత్తానిలై స్త్రిభిః,
అజీర్ణం కేచి దిచ్ఛన్తి చతుర్థం రసశేషతః. 7
అజీర్ణం పంచమం కేచి న్నిర్దోషం దినపాకి చ,
వదంతి షష్ఠం చాజీర్ణం ప్రాకృతం ప్రతివాసరమ్.

వాతపిత్తకఫములయందు కఫమువలన ఆమమును, పిత్తమువలన విదగ్ధమును, వాతమువలన విష్టబ్ధమును అను అజీర్ణరోగములు కలుగును. ఆహారరసము మిగిలియున్న నాలవయజీర్ణము కలుగునని కొందఱందురు. రాత్రి దినినయన్నము మరుచటిదినము పక్వమైనయెడల నది నిర్దోష మగునైదవయజీర్ణ మనియుం ప్రతిదినము సాలస్యముగ జీర్ణ మయినయెడల ప్రాకృత మను నాఱవయజీర్ణ మనియుం నిట్లజీర్ణరోగమును నాఱువిధములుగాఁ జెప్పుచున్నారు. ఇందు మొదటినాలు గజీర్ణములును ప్రధానములు.

యథా —

అజీర్ణప్రభవా రోగా స్తదజీర్ణం చతుర్విధమ్,
ఆమం విదగ్ధం విష్టబ్ధం రసాజీర్ణం చతుర్థకమ్. 9

ఆమము, విదగ్ధము, విష్టబ్ధము, రసాజీర్ణము అను నాలు గజీర్ణరోగములును ముఖ్యములై యున్నవి.

ఆమాజీర్ణలక్షణములు.

తత్రామేగురుతోత్క్లేదఃశోథోగండాక్షికూటగః
ఉద్గ్లానిశ్చ యథాభుక్త మవిదగ్ధః ప్రవర్తతే. 10

ఆమాజీర్ణమునందు దేహము జడముగా నుండుట, క్లేదము, చెక్కిళ్లు, కనులువాచుట, తిన్నదాని నట్లే కక్కుట ఇట్టిలక్షణములు గలుగును.

విదగ్ధాజీర్ణలక్షణములు.

విదగ్ధేభ్రమతృణ్మూర్ఛాః పిత్తాచ్చ వివిధా రుజః,
ఉద్గారశ్చ సధూమామ్ల స్స్వేదో దాహశ్చ
జాయతే. 11

విదగ్ధాజీర్ణమునందు పులిత్రేఁపులు, భ్రమము, దప్పి, మూర్ఛ మున్నగునవి గలుగును. మఱియు ననేకము లగుపిత్త వికారములును, పొగతోఁ గూడి యమ్లసహిత మగువాంతియు, చెమటయు, తాపమును గలుగును.

విష్టబ్ధాజీర్ణలక్షణములు.

విష్టబ్ధే శూల మాధ్మానం వివిధా వాతవేదనాః,
మలవాతాప్రవృత్తిశ్చ స్తంభో మోహో ఽంగ
పీడనమ్. 12

శూలము, పొట్ట యుబ్బుట, పలువిధము లగువాతవేద

నలు, మలము, అపానవాతము బయలు వెడలకుండుట, శరీరము మొద్దుబాఱుట, మోహము ఇట్టిలక్షణములు విష్టబ్ధాజీర్ణమునందు గలుగును.

రసాజీర్ణలక్షణములు.

రసశేషేఽన్నవిద్వేషో హృదయాచ్ఛుద్ధిగౌరవే.

రసాజీర్ణమునందు అన్నద్వేషము, గుండెలుబరువుగనుండుట శరీరము జడమగుట ఈలక్షణములు గలుగును.

అజీర్ణములయం దుపచారములు.

ఆమే చోష్ణోదకం పేయం దగ్ధే చోదరస్వేదనమ్,
విష్టబ్ధే రేచనం చైవ శయనం రసశేషకే. 13

ఆమాజీర్ణమునందు వేఁడినీరుద్రాగుట, విదగ్ధాజీర్ణమునందు పొట్టను జెమట పట్టునట్లు కాచుకొనుట, విష్టబ్ధాజీర్ణమునందు విరేచనౌషధమును బుచ్చుకొనుట, రసాజీర్ణమునందుఁ బరుండుట యుపచారములగును. ఈయుపచారములవలన నజీర్ణరోగమున కించుక శాంతి గలుగును.

అజీర్ణపాచనదివసములు.

ఘృతాజీర్ణే దినాః పంచ తైలే ద్వాదశక స్తథా,
తిథిసంఖ్యా పయస్యుక్తా దధ్ని వా వింశతి
స్మృతా. 14

నేయివలనఁ గలిగినయజీర్ణము 5-దినములలోను, నూనెవలనఁ గలిగిన యజీర్ణము 12-దినములలోను, పాలవలనఁ గలిగిన

యజీర్ణము 15-దినములలోను, పెరుఁగువలనఁ గలిగినయజీర్ణము 20-దినములలోను పక్వమగును.

ఆమాన్నం సప్తరాత్రేణ దధి షోడశభి స్తథా,
క్షీరం వింశతిభి ర్జ్ఞేయం మాంసం మాసేన
పచ్యతే. 15

ఆమాజీర్ణము 7 రాత్రులకును, పెరుగువలనకలిగిన అజీర్ణము 26 రాత్రులకును, పాలు 20 రాత్రులకును, మాంసాజీర్ణము 1 మాసమునకును నశించును.

అజీర్ణముల కౌషధములు.

ఉష్ణోదకం ఘృతాజీర్ణే తైలాజీర్ణేచ కాంజికమ్,
గోధూమేకర్కటీశ్రేష్ఠా కదళ్యామ్రఫలేఘృతమ్.

అజీర్ణము నేయివలనఁ గలిగిన వేఁడినీరును, నూనెవలనఁ గలిగిన బియ్యపుకడుగును ద్రాగవలయును. గోదుమలవలనఁ గలిగిన దోసకాయను దినవలయును. అరఁటిపండ్లు, మామిడిపండ్లు వీనివలనఁ గలిగిన నెయ్యిని ద్రాగునది.

నాలీకేరజలేషుతండులజలం క్షీరంరసా లేహితం,
జంబీరోత్థరసో ఘృతే సముచిత స్సర్పిస్తుమోచా
ఫలే, గోధూమేషు చ కర్కటీ హితతమామాం
సాదనేకాంజికం, నారంగే గుడభక్షణంచ కథితం
పిండాలుకే కోద్రవమ్. 17

అజీర్ణము కొబ్బరికాయ తినినందునఁ గలిగిన బియ్యపు కడుగును, మామిడిపండ్లవలనఁ గలిగినఁ బాలును, నేయివలనఁ గలిగిన నిమ్మపండ్లరసమును, అరఁటిపండ్లవలనఁ గలిగిన నేయియు, గోదుమరొట్టెవలనఁ గలిగిన దోసకాయయు, మాంసమువలనఁ గలిగిన కలిని, నారింజపండ్లవలనఁ గలిగిన బెల్లమును, చామకంద గడ్డవలనఁ గలిగిన ఆరిక బియ్యమును సేవించిన నజీర్ణము శమించును.

పిష్టాన్నే సలిలం ప్రియాలఫలజే పథ్యా హితా
మాషజే ఖండం క్షీరభవేతు తీవ్ర ముచితం
కోష్ణాంబు కాళింగజే, మత్స్యే చూతఫలం
త్వజీర్ణశమనం మధ్వంబు పానాత్యయే తైలం
పుష్కరజే కటుప్రశమనం శేషాంస్తు బుద్ధ్యా
జయేత్. 18

అజీర్ణము రొట్టె, పూరి మున్నగుపిండివంటలచేఁ గలిగినయెడల నీరును ద్రాగవలయును. చారపప్పువలనఁ గలిగిన కరకకాయయు, మినుములవలనఁ గలిగినఁగలకండయు, పాలవలనఁ గలిగిన మజ్జిగయు, పుచ్చకాయవలనఁగలిగిన వేఁడినీరును, చేపమాంసమువలనఁగలిగినమామిడిపండును హితకరములు. మద్యమువలనఁ గలిగిన యజీర్ణమునకు తేనెగలిపిన నీరును, తామరమిద్దెలవలనఁ గలిగిన యజీర్ణమునకు నూనెయుఁ ద్రాగిన నజీర్ణము శమించును. తక్కినవానికి వైద్యుఁ డూహింపవలయును.

పనసే కదలం కదళేచ ఘృతం
ఘృతపాకవిధా వపి జంభరసః,
తదుపద్రవశాంతికరం లవణం
లవణేఽపి చ తండులవారిపరమ్. 19

అజీర్ణవిషయమై పనసకు నరఁటిపండు, అరఁటికి నేయియు, నేయికి నిమ్మపండ్లరసమును, నిమ్మపండ్లరసమునకు ఉప్పును, ఉప్పునకు బియ్యపుకడుగును విరుగుడు పదార్థములు.

నారికేళఫలతాళమూలయోః
పాచనం య ఇహ తండులం విదుః,
తే వదంతి మునయోఽథ తండులా
క్షీరవారి పరిపాచయత్యపి. 20

టెంకాయ, తాటితేగ వీనికి బియ్యమును ఆబియ్యమునకు నీరు గలిసిన పాలును విరుగుడు పదార్థములు.

దాడిమామలకతాళతిందుకీ
బీజపూరలవలీఫలాని చ,
వాకులం ఫల మతీవ పాచయే
త్పాక మేతి వకులం స్వమూలతః. 21

దానిమ్మ, ఉసిరిక, తాటిపండు, తుమికి, మాదీఫలము, చింతకాయ వీనివలనఁ గలిగిన యజీర్ణమునకు పొగడపండ్లును, ఆపొగడపండ్లవలని యజీర్ణమునకుఁ బొగడవేళ్లును విరుగుడు పదార్థములు.

మధూకమాలూరసృపాదనానాం
పరూషఖర్జూరకపిత్థకానామ్,
పాకాయ పేయం పిచుమందబీజం
సిద్ధార్థకో హన్తి చ బీజపూరమ్. 22

ఇప్ప, మారేడు, మోరటి, పేరీఁదు, ఖర్జూరము, వెలగ వీని వలనఁగలిగినయజీర్ణమునకు వేపగింజలను నీటితోనూఱి త్రాగిన శమించును. మాదీఫలమువలనఁ గలిగిన యజీర్ణము తెల్లావాలు వేయించి పొడిగొట్టి తినిన శమించును.

ఆమ్రాతకోదుంబరపిప్పలీనాం
ఫలాని చ ప్లక్షవటాదికానామ్,
విశ్వౌషధం పర్యుషితోదకేన
సౌవర్చలే తామ్రఫలస్య పాకమ్. 23

అంబాళపుపండ్లు, అత్తిపండ్లు, పిప్పళ్లు, జువ్విపండ్లు మఱ్ఱిపండ్లు వీనివలనఁ గలిగిన యజీర్ణమునకు లోపటిదినముచేర్చియుంచిన నీటితో సొంటిని నూఱి పానము చేయఁదగు. మామిడిపండు యొక్క యజీర్ణమునకు సౌవర్చలవణమునూఱి తినిన శాంతించును.

మృణాళఖర్జూరకహారహారా
కసేరుశృంగాటకశర్కరాణామ్,
యథా విపాకాయ చ భద్రముస్తం
తథా రసోనేషు చ భద్రముస్తమ్. 24

తామరతూండు, ఖర్జూరపుపండ్లు, నల్లద్రాక్ష, సింగాడి కాయలు, పరికగడ్డ, చక్కెర, వెల్లుల్లి వీనివలనఁ గలిగిన యజీర్ణము భద్రముస్తలు భక్షించినచో శమించును.

గోధూమమాషౌ హరిమంథముద్గా
యవాంసతీనాం కితవో నిహంతి,
యన్మాతులుఙ్గే ఫల మేతి పాకం
క్షణేన సోఽయం లవణానుభావః. 25

గోధుమలు, మినుములు, సెనగలు, పెసలు, యవధాన్యము, ఎఱ్ఱగిసెవిత్తులు, అలచందలని, లేక పెద్దదూర్వయను ధాన్యవిశేషము అనికొందఱు. వీనివలనఁ గలిగిన యజీర్ణమును ఉమ్మెత్తరసము పోఁగొట్టును. మాదీఫలమువలనఁ గలుగునజీర్ణమును సైంధవలవణము నశింపఁజేయును.

సౌవీరం ఫల ముష్ణవారి హన్యాత్
ప్రాచీనామలకంచ రాజికైకా,
ఖర్జూరం చ పరూషకం ప్రియాలం
తైలం తాలఫలే పచే న్మరీచమ్. 26

రేగుపండును వేడినీరును, ఉసిరికను ఆవాలును, ఖర్జూరము, పెద్ద ఈఁతపండ్లు, ద్రాక్ష వీనికి నూనెయును, తాటిపండును మిరియాలును విరుగుడుపదార్థములు. గావున వీనివలన వాని యజీర్ణము నశించును.

నాగరం హరతి బిల్వజాంబవం
పాచయే న్మధురికా కపిత్థజమ్,

సర్వదైవ సకలామయహా స్త్రీ
ప్రీతయేఽగ్నిజననీ గదితా సా. 27

మారేడు, నేరేడు, వీనియజీర్ణమును సొంటియును, వెలగపండుయొక్క యజీర్ణమును అడవిసదాపయును నశింపఁజేయును. ఈసదాప యన్నియజీర్ణములను నశింపఁజేసి యగ్నిదీప్తిని గలిగించుటయందు మిగుల శ్రేష్ఠమైనది.

పనసకామలకీఫలపక్తయే
భజత సర్జతరోశ్చ సుబీజకమ్,
శకల మప్యదితం ను దినం ఫలం
ప్రపచతి ప్రసృతం కపికచ్ఛుజమ్. 28

పనసపండ్లు, ఉసిరికపండ్లు, వీనియజీర్ణమునందు ఏపెవిత్తులఁ దినిన శమించును. అన్నియజీర్ణములయందును దూలగొండివిత్తులు హితకరములు.

పిశితపనసయో స్స్యా దామ్రబీజేన పాకః
కృసరమహిషయోష్షిత్రీ రయో స్సైంధవేన,
చిపిటపరిణతి స్స్యా త్పిప్పలీదీప్యకాభ్యా
మపహరతి తుషాంబు ద్వైదలానా మజీర్ణమ్. 29

మాంసము, పనస వీనియజీర్ణమును మామిడిజీడియు, పులగము, బఱ్ఱెపాలు, చనుబాలు వీనియజీర్ణమును సైంధవలవణమును, అటుకులయజీర్ణమును పిప్పళ్లు, ఓమమును, రెండుపప్పులుగల (సెనగలుమున్నగునవి) ధాన్యముయొక్క యజీర్ణమును మంచునీరును నశింపఁజేయును.

కర్పూరకపూరే ఫలనాగవల్లీ
కాశ్మీరజాతీఫలజాతికోశమ్,
కస్తూరికా శైలుకనారికేళ
ఫలం పచ త్యాశు సముద్రఫేనః. 30

కర్పూరము, పోకకాయ, తమలపాకులు, కుంకుమపువ్వు జాజికాయలు, జాపత్రి, కస్తూరి, విరిగిపండ్లు, టెంకాయలు, వీనియజీర్ణమును సముద్రపునురుఁగు నశింపఁజేయును.

శ్యామాకనీవారకులుత్థషష్ఠీ
నిష్పావకంగూర్థదిమండకస్తు,
చించాకులత్థౌతిలతైలయోగో
జటాఽబ్దనాదస్య నిహంత్యథామ్రమ్. 31

చామలు, నెవ్వరిధాన్యము, ఉలవలు, ఆఱువదిదినములలోఁ బండుధాన్యము, అనుములు, కొఱ్ఱలు వీనియజీర్ణమును, పెరుఁగుమీఁదితేటనీరు నశింపఁజేయును. చింత, ఉలవలు వీని యజీర్ణమును నువ్వులనూనెయు, మామిడిపండుయొక్క యజీర్ణమును ఉలిమిరిచెట్టుయూడయు నశింపఁజేయును.

కసేరుశృంగాటమృణాళమృద్వీ
ఖర్జూరఖండా హ్యపి నాగరేణ,
పలాశభస్మాంబు తథా రజో వా
రసో నిహన్యా ద్రస మిక్షు జాతమ్. 32

నల్లద్రాక్ష, పరికెగడ్డ, తామరతూఁడు, ద్రాక్ష, ఖర్జూరపుపండ్లు వీనియజీర్ణమును సొంటియు, చెఱకురసమువలనఁ

కలిగినయజీర్ణమును మోదుగభస్మము కలిపిననీరుగాని, మోదుగు చూర్ణముగాని, మోదుగురసముగాని నశింపఁజేయును.

నిమ్బూఫలేనా ప్యథ వోషణేన
కోష్ణామ్బునా వా ఘృత మేతి పాకమ్,
తిలాదితైలా న్యపి కాంజికేన
సర్జస్య మజ్జా పనసామలక్యా. 33

నెయ్యివలనఁ గలిగినయజీర్ణము నిమ్మపండ్లు చేతఁగాని, పిప్పళ్లచేతఁ గాని, నులివెచ్చనీటిచేఁ గాని శమించును. నువ్వుల నూనెయజీర్ణము గంజిచేతను, పనస, ఉసిరిక వీనియజీర్ణము ఏపె బంకచేతను శమించును.

కిమత్ర చిత్రం బహుమాంసమత్స్యై
ర్భోజీ సుఖీ స్యా త్పరిపీతశూక్తః,
ఇ త్యద్భుతం కేవలవహ్నిపక్వ
మాంసేన మత్స్యైః పరిపాక మేతి. 34

మాంసమును, మత్స్యములను మితిమీఱి తినుటచేఁ గలిగిన యజీర్ణము శూక్తపానము (శూక్తవిధి 26-27 పుట చూడుము.) మద్యపానము చేసినచో శమించును. మత్స్యముల యజీర్ణము కేవలము నిప్పుమీఁదనే కాల్పఁబడిన మాంసముచే శమించును.

కపోతపారావతనీలకంఠ
కపింజలానాం పిశితాని జగ్ధ్వా,

కాశస్య మూలం పరిపీయ పిష్టం
సుఖీ భవే న్నో బహుశోఽనుభూతమ్. 35

ఆడవిపావురము, పెంపుడు పావురము, నెమిలి, కపింజల (కముఁజు)పక్షి, వీనిమాంసము దినుటచేఁ గలిగిన యజీర్ణము జెల్లుగడ్డివేళ్లను నూఱి రసముతీసి పానము చేసినచోశమించును.

వ్యోషై రసాల స్సురభీపయ స్తు
మండేన కోష్ణేన విపాక మేతి,
శంఖస్య చూర్ణేన హయాదినారీ
పయో దధి క్షిప్ర ముపైతి పాకమ్. 36

మామిడిపండుయొక్క యజీర్ణము సొంటి పిప్పలిమిరియములచే శాంతించును. ఆవుపాలయజీర్ణము కొంచెము వేఁడిగనుండిన గంజిచేతను, గుఱ్ఱము మున్నగు వానిపాలు పెరుఁగులవలనఁ గాని, చనుబాలవలనఁ గాని కలిగిన యజీర్ణము శంఖచూర్ణముచేతను, శమించును.

వటో వేసవారా ల్లవంగేన ఫేనీ
శమం పర్పట శ్శిగ్రుబీజేన యాతి,
కణామూలతో లడ్డుకాపూపశష్టా
విపాకీ భవే చ్ఛష్కులీమండయో శ్చ. 37

మినుపగారెలు, పెసరగారెలు వేసవార మనుమద్యవిశేషముచేతను, ఫేణీలు (ఒకానొకపిండివంట) లవంగము చేతను, అప్పడములు మునగవిత్తులచేతను, లడ్డు, అప్పములు, అరి

సెలు, జంతికలు, పాలకాయలు, వేపుడుబియ్యము, వడియాలు మున్నగునవి పిప్పలీమూలముచేతను జీర్ణమగును.

శ్వావిద్గోధాశల్లకీచిత్తలాద్యా
ఆవిక్షీరా త్కోలకూర్మాదయోఽపి,
జీర్యం త్యేవం పాయసో ముద్గయూషా
త్సాముద్రాద ప్యారనాళం సుఖాయ. 38

ఏదుపంది, ఉడుము, ముండ్లుగల యేదుపంది, చేఁప, ఊరపంది, తాఁబేలు, మున్నగువాని మాంసముచేఁ గలిగిన యజీర్ణము గొఱ్ఱెపాలచేతను, పాయసమువలనఁ గలిగిన యజీర్ణము పెసరకట్టుచేతను, పుల్లనీళ్ళవలనఁ గలిగిన యజీర్ణము సముద్రలవణముచేతను శమించును.

తప్తం తప్తం హేమవా తార మగ్నౌ
వారం వారం క్షిప్త మంభస్తు తచ్చ,
పీత్వాఽవశ్యం దీర్ఘకాలోపపన్న
మంభోఽజీర్ణం శీఘ్ర మేవం జహాతి 39

బంగారుగాని వెండిగాని మాటిమాటికిఁ గొలిమిలో బాగుగఁగాల్చుచు పెక్కుమాఱులు నీటిలో ముంచి యావేఁడినీటిని త్రాగినయెడల బహుకాలమునుండి యున్న యజీర్ణము శమించును.

పాలంకికాకేచుకకారవేల్ల
వార్తాకవంశాంకురమూలకానామ్,

ఉపోదకాలాబుపటోలకానాం
సిద్ధార్థకో మేఘురవస్య పత్త్రైః. 40

అందుగుపండ్లు, కామంచికూర, కాకర, వంకాయ, వెదురుమొలక, ముల్లంగిగడ్డ,బచ్చలికూర,చిర్రికూర,సొరకాయ; పొట్లకాయ వీనివలనఁ గలుగు నజీర్ణము ఆవాలచే నశించును.

శుంఠీసతీనస్య చ నాగరంగ
జంబీరయోః కోద్రవకోనిహంతా,
జరాసిరాగైరికచందనాభ్యా
మభ్యేతి పాకం బహుశోఽనుభూతమ్. 41

అలచందలవలనఁ గలిగిన యజీర్ణము సొంటిచేతను, నారింజ, నిమ్మవీనియజీర్ణము ఆరికబియ్యముచేతను, పాలపండ్ల యజీర్ణము కావిరాయి, చందనము వీనిచేతను శమించును.

పటోలవంశాంకురకారవేల్ల
ఫలాన్యలాబూని బహూని జగ్ధ్వా,
క్షారోదకం బ్రహ్మతరోర్నిపీయ
భోక్తుం పున ర్వాంఛతి తావ దేవ. 42

పొట్ల, వెదురుమొలకలు,కాకరకాయలు,సొరకాయలు ఇవి మిక్కుటముగఁ దినుటచే నజీర్ణము గలిగెనేని మోదుగ చెక్కయొక్క క్షారోదకము (మోదుగుమున్నగువాని కట్టెలను కాల్చినపుడు పుట్టిన లవణరసభస్మమునకు క్షారమని పేరు. ఈక్షారమునకు నాలింతలు నీరు పోసి కలియఁబెట్టి గుడ్డలో

నాలవపాలు మిగులునట్లు పాత్రమునందు పడియఁగట్టఁబడినది క్షారోదకమనఁబడును.) పానముసేసిన శమించును.

విపచ్యతే సూరణకో గుడేన
తథాలుకం తండులతోయపానాత్,
జంబీరనీరేణ నిశారసోనం
ముస్తస్య చూర్ణేన విపాకమేతి. 43

కందదుంపయజీర్ణము బెల్లముచేతను, ఉర్లగడ్డ యజీర్ణము బియ్యపుకడుగుచేతను, పసుపుయొక్క యజీర్ణము నిమ్మపండ్లరసముచేతను, వెల్లుల్లిగడ్డయజీర్ణము తుంగగడ్డలచూర్ణము చేతను నశించును.

చంచూకసిద్ధార్థకవాస్తుకానాం
గాయత్రిసారక్వథితేన పాకః,
శాకాని సర్వాణ్యుపయాంతి పాకం
క్షారేణ సద్యస్తిలనాళజేన. 44

చింతాకు, జెల్లావాలు, చక్రవర్తికూర వీనియజీర్ణము నందు చండ్రచేవపొడితో కషాయము గాచి సేవించిన శమించును. ఏకూరవలనఁ గలిగినయజీర్ణమైనను నువ్వుకాడలక్షారముచే శమించును.

స్నేహాజీర్ణం రోగిణాం ముద్గచూర్ణం
జ్వాలాశూక్తో హంతి వైరోచికానామ్,

మాషాజీర్ణం నింబమూలేన పాకం
చించాముంచత్యమ్లతాం చూర్ణయోగాత్. 45

నూనె, నెయ్యి మున్నగు స్నేహపదార్థముల యజీర్ణమునందు పెసరపాడుమును దినిన గుణముగలుగును. మిక్కిలి రుచిగల పదార్థములు భుజించుటవలనఁ గలిగిన యజీర్ణమునకు జ్వాలాశూక్తమును (గంజి) (శూక్తమును చేయువిధి 26-27 పుటలఁ జూడుము.) మినుములయజీర్ణము వేపవేళ్ళవలనను, చింతపండుయొక్క యజీర్ణము ఉప్పువలనను నశించును.

ఉష్ణేన శీతం శిశిరేణ చోష్ణ
మమ్లేన చ క్షారగణో గుణాయ,
స్నేహేన తీక్ష్ణం వమనాతియోగే
సితాహితాం స్యాదితి కాశ్యపోక్తిః. 46

ఉష్ణకర మగుపదార్థము శీతరోగములను, శీతకరమగు పదార్థ ముష్ణరోగములను నశింపఁజేయును. చింతపండు ఉప్పుతోఁ గలసినను, పిప్పళ్లు, మిరియములు మున్నగుతీక్ష్ణవస్తువులు నెయ్యి మున్నగుస్నేహపదార్థములతోఁ గలసినను మిక్కిలి గుణము నిచ్చును. విపరీతమగు వమనౌషధములవలనఁ గలిగిన అవగుణమును శర్కర పోఁగొట్టు నని కాశ్యపుఁడు చెప్పియుండెను.

తామ్బూలమధ్యస్థితచూర్ణకేన
సందహ్యతే యస్య ముఖం నరస్య,
తైలేన వా కేవలకాంజికేన
సుఖాయ గండూష మసౌ విదధ్యాత్ 47

తాంబూలము వేసుకొనినపుడు సున్నము హెచ్చయి నోరు పొక్కినయెడల నూనెతోఁ గాని గంజితోఁ గాని గండూషము చేసికొనిన గుణము గలుగును.

శీతోదకం నస్యజరోగహారి
నారిపయ శ్చాంజనరుగ్వినాశి,
శాలోదకం ధూమగదే ప్రశస్తం
ధాత్రీవిలేపోఽతివిరేచనోత్థే. 48

ముక్కుపొడుమువలనఁ గలిగిన నాసారోగములు శీతోదకమువలన శాంతించును. కాటుకవలనఁ గలిగిన నేత్రరోగములు చనుబాలచే నశించును. పొగద్రాగుటవలనఁ గలిగినరోగములు ఏపెకషాయముచే శమించును విరేచనము లధికముగఁ గలుగుచున్నచో నుసిరికపండ్లరసముచే శాంతించును.

మృగస్య మాంసం శ్రమజేఽనుకూలం
ప్రవాతసుప్తి స్సురతావసానే,
క్షారోషణాసైంధవసాధితం తు
ఛాగాండభుక్తం సురతాతిరేకే. 49

దండెములు తీయుట, కసరత్తు, గుజ్జుపుస్వారీ మున్నగు శరీరవ్యాయామమువలనఁ గలిగినరోగమునకు జింకమాంస మనుకూల మయినది. రతివలనఁ గలిగిన శ్రమమునకు చల్లనిగాలిలోఁ బరుండుట యుక్తము. అతిసురతముచేఁ గలిగినరోగమునకు యవక్షారము, పిప్పలి, సైంధవలవణము వీనిలో వేసి వేయించిన మేకవృషణములను దినిన గుణము గలుగును.

శ్రవణపూరణజే తిలతైలతః,
శ్రవణపూరణ మేవ సుఖం విదుః,
కబళజేషు గదే ష్వథ కారయే
త్కమలమార్ద్రికజద్రవజం పునః. 50

నువ్వులనూనెచే కర్ణపూరణమువలనఁ గలిగినరోగమునకుఁ గర్ణములందు నువ్వులునూనె పోసిననే శాంతి గలుగును. అన్నకబళములవలనఁ గలిగినరోగమునందు అన్నకబళమునం దల్లపురసమును గలిపి సేవించిన శాంతించును.

ఏర్వారుచీనారుకయోః ఫలాని
కూశ్మాండకం చ త్రపుసీఫలం చ,
నిహంతి సద్యో హి కరంజబీజ
రసం తథా వారుణి మేకమూలమ్. 51

దోసపండ్లు, మలామఁదోసపండ్లు, జానపండ్లు వీనివలనఁ గలిగినయజీర్ణమునందు క్రానుగువిత్తులస్వరసము నిచ్చిన శాంతించును. కల్లుమొక్కయజీర్ణమును తెల్లతామరదుంప (లేక, పుండరీకమను చెట్టు) నశింపఁజేయును.

స్త్రీకేశాంబు నిపీత మాశు హాన్యాత్
ప్రాచీనామలకం సపాణిమర్దమ్,
శుంఠీధాన్యకవారి హంతి సద్య
స్తాంతానా మవికాసజా న్వికారాన్. 52

ప్రాచీనామలకము, క్రానుగు వీని దోషమును స్త్రీతల వెండ్రుకలు గడిగిన నీటిని పానము చేసిన శమించును. జఠరాగ్ని మందమై యామదోషమువలనఁ గలిగినరోగమందు సొంటి, దనియాలు వీనికషాయము. నొసంగిన నజీర్ణము శమించి యగ్నిదీప్తి గలుగును.

మదయతి న హి మద్యం జాతు చే త్పీతమద్యః
పిబతి ఘృతసమేతాం శర్కరా మేవ సద్యః,
అథ ఘనమధుకైలాకుష్ఠదార్వేలవాలు
ప్రకటితకమలాస్యే మద్యగంధోఽపి న స్యాత్.

కల్లును త్రాగినపిదప నేతిలో శర్కరఁ గలిపికొని భక్షించెనేని మద్యవికారములు గలుగవు. తుంగగడ్డలు, అతిమధురము, ఏలకులు, చెంగల్వకోష్టు, దేవదారుపట్ట, నూగుదోస వీని చూర్ణమును నోటియం దుంచుకొనిన మద్యగంధముగూడ రానేరదు.

కూశ్మాండకస్య స్వరసో గుడేన
పీతో మదం కోద్రవజం నిహన్తి,
పయో నిపీతం సితయా సమేత
ముత్పన్నమృత్యుత్వ ముపాకరోతి.

తెల్లగుమ్మడిస్వరసమునందు బెల్లమును గలిపిపానముఁజేసిన ఆళ్లవలనఁ గలిగినమదము శమించును. పాలయందు చక్కెరఁ గలిపి త్రాగినయెడల ధాతుక్షయము, కార్శ్యము మున్నగురోగములు నశించును.

ఘ్రాత్వా శుకాక్షీం విపినోపలం వా
సంప్రాశ్య కేచి త్త్రుటిశర్కరాం వా,
శీతాంబు పీత్వా చులకేన వాఽపి
ప్రసహ్య పూగీఫల ముజ్జహాతి. 55

పోకచెక్కలవలనఁ గలుగు సొక్కు అడవిలోనిబండను వాసనఁజూచినను, కలకండను భక్షించినను, పుడిసిలితో చన్నీటిని ద్రాగినను నశించును.(పోక కంఠమునం దడ్డపడినచో పోక పిచ్చిగలుగు నందురు.)

ఏలార్ద్రికాంభోధరచందనానాం
చూర్ణం యథాపూర్వవివర్ధితానామ్,
ప్రచర్వ్య వక్త్రే ఘృత మాశు హంతి
సురారసోనాదిజ ముగ్రగంధమ్. 56

ఏలకులు, అల్లము, తుంగగడ్డలు, రక్తచందనము ఇవి క్రమముగా, ఏలకులు నాలుగుపాళ్లు, అల్లము మూఁడుపాళ్లు, తుంగగడ్డలు రెండుపాళ్లు, చందనము ఒకపాలు వీనినిచూర్ణము జేసి నోటిలో వేసికొనిన ఉల్లిగడ్డ, మద్యము మున్నగువానిచేఁ గలిగినదుర్గంధము శమించును.

గుడమధుకాంజికతక్రవిభాగాః
స్యు ర్ద్విగుణా స్తు యథోత్తర మేతే,
త్రీణి దినా న్యథ ధాన్యసమూహే
స్థాపిత మేత దుశంతి హి శూక్తమ్. 57

బెల్లముఒకపాలు, తేనెరెండుపాళ్లు, గంజి నాలుగుపాళ్లు, మజ్జిగఎనిమిదిపాళ్లు వీనిని ఒకపాత్రలోఁ బోసి మూఁడు దినములు ధాన్యమధ్యమం దుంచిన నయ్యది శూక్త మనఁబడును.

శూక్త ముక్త మపి య ద్బహుభేదం
హంతి సర్వ మిద మామయఖేదమ్,
య న్మయా నిగదితం మధు శూక్తం
త ద్భిషగ్భి రథ పాచన ముక్తమ్. 58

వైద్యశాస్త్రమునందు శూక్తభేదములనేకములు చెప్పఁబడియున్నవి. అవియన్నియు ఆమరోగములను బోఁగొట్టును. ఐనను ఈగ్రంథమునందుఁ జెప్పఁబడినమధుశూక్తము పాచనమును చక్కఁగాఁ జేయును. (ఇది కాశీరాజమతము.)

సైంధవత్రికటుధాన్యజీరకై
ర్దాడిమీరజనిరామఠాన్వితః,
పాచనో ఽత్ర జఠరాగ్నిదీపనో
వేశవార ఉదితో మనీషిభిః. 59

సైంధవలవణము, సొంటి, పిప్పళ్లు, మిరియాలు, ధనియాలు, జీలకఱ్ఱ, పసుపు, దానిమ్మవిత్తులు, ఇంగువ వీనినొకచోఁ జేర్చిన నిది వేశవార మనఁబడును. ఇయ్యది అగ్నిదీప్తిని పాచనమును గలుగఁ జేయును.

విశ్వౌషధచపలోషణ
సైంధవధాన్యాక హింగురాజీభిః,

కరకాజాజియుతాభిః
గదితో మునిభిస్తు వేశవారోఽయం. 60

సొంటి, పిప్పళ్లు, మిరియాలు, సైంధవలవణము, ఇంగువ, ఆవాలు, దానిమ్మవిత్తులు, జీలకఱ్ఱ, వీనిని చేర్చి సిద్ధము చేయఁబడిన వేశవార మనుమసాలా గుణకారి యగును.

అనేకఋషివాక్యైస్తుసారమాదాయయత్నతః,
దత్తరామేణ రచితా సంతుష్ట్యా ఽజీర్ణమంజరీ.
ఇతి శ్రీమాథురవంశోద్భవపండితకన్హైయాలాల
పాఠకపుత్ర దత్తరామరచితా
అజీర్ణమంజరీ సమాప్తా.

దత్తరాముఁ డనువైద్యుఁ డనేకఋషిమతముల నాలోచించి తత్సారభూత మగు నీ యాజీర్ణమంజరి యనుగ్రంథమును రచించెను.

అజీర్ణమంజరి సమాప్తము.

అనుబంధము.

అజీర్ణహరౌషధములు.

విశ్వభేషజచూర్ణము.

విశ్వభేషజం హింగు టంకణం
మాగధీ చ సౌవర్చలం త్విదమ్,
శిగ్రుపాదజైః భావితం రసైః
శూలనాశనం క్షుత్ప్రబోధనమ్. 62

సొంటి, ఇంగువ, వెలిగారము, పిప్పళ్లు, సౌవర్చలవణము వీనిని మునగవేరురసములో భావనచేసి సేవించిన మందాగ్ని, శూలము నశించును.

హరీతక్యాదివటి.

హరీతకీ హరితుల్యాషడ్గుణా
చతుర్గుణా చతురవిశాలపిప్పలీ,
చిత్రకం వరదవ్రైకసైంధవం
రసాయనం కురు నృప వటి వహ్నిదీపనీ. 63

కరకకాయలు ఆఱుభాగములు, పిప్పళ్లు, గజపిప్పళ్లు నాలుగు భాగములు, చిత్రమూలము ఒకభాగము, సైంధవలవణము ఒకభాగము వీనిని నిమ్మపండ్లరసముతో రసాయనముగాఁ జేసి సేవించిన సమస్తాజీర్ణరోగములును నశించును.

తక్రహరీతకీయోగము.

తక్రే సుసంస్వేద్య శివాశతాని
తద్బీజ ముద్ధృత్య చ కౌశలేన,
షడూషణం పంచపటూని హింగు
క్షౌ ద్వా వజాజీ మజమోదకం చ. 64

షడూషణాదే స్త్రివృదర్ధభాగం
గణే ప్రదేయం పటగాలితస్య,
విభావ్య చుక్రేణ రజాం స్యమీషాం
క్షిపే చ్ఛివాం బీజనికాస్యగర్భే. 65

సమూహ్య ఘర్మేషు విశోష్య తాసాం
హారీతకీ మన్యతమాం నిషేవేత్,
అజీర్ణమందానలజాఠరామయాన్
సమూలశూలం గ్రహణీగుదాంకురాన్. 66

విబంధ మానాహరుజో జయ త్యసౌ
సహామవాతా అమృతా హారీతకీ,

నూఱుకరక్కాయలను మజ్జిగలో నానబెట్టి విత్తులు దీసి వైచి యందు షడూషణము, (పిప్పలి, పిప్పలిమూలము, వస, చిత్రమూలము, సొంటి, మిరియాలు) పంచపటువులు (కాచలవణము, సైంధవలవణము, సముద్రలవణము, సౌవర్చలవణము, బిడాలవణము) ఇంగువ, సజ్జక్షారము, యవక్షారము, జీలకఱ్ఱ, అజామోదము (ఓమము) వీనిని ప్రత్యేక మొక్కొకతులమును

తెల్లతెగడపై యన్నివస్తువుల తూనికలో సగముభాగమును వీనిని చూర్ణముచేసి వస్త్రగాలితముచేసి యాచూర్ణమును పుల్లప్రబ్బలి రసముతో భావనచేసి యందు కరకకాయలు వైచి పిదప వాని నెండ నెండించి ప్రతిదినము నొక్కొకకరకకాయను సేవించుచుండిన అజీర్ణము, మందాగ్ని, ఉదరరోగములు, శూలము, గ్రహణి, మూలరోగము, మలబంధము, పొట్టయుబ్బుట, ఆమవాతము మున్నగువ్యాధులనుదొలఁగించును. దీనికి అమృతహరీతకీ యనునామాంతరముగలదు.

వైశ్వానరక్షారము.

స్నుహ్యర్క చిత్రకైరండలవణం చ పున
ర్నవం,తిలాపామార్గకదళీపలాశాతింత్రిణీ తథా.
గృహీత్వా జ్వాలయే దేత త్పృష్ఠం భస్మాఖిలం చ
తత్. జలాఢకే విప క్తవ్యం యావ త్పాదావశే
షితమ్. సుప్రసన్నం వినిస్రావ్య లవణం ప్రస్థ
సంయుతమ్, పక్వనిర్ధూమకఠినసూక్ష్మచూర్ణం
కృతం పునః. యవానీజీరకవ్యోషస్థూలజీరకహిం
గుభిః, పృథగర్ధ ఫలై రేభి శ్చూర్ణితై స్తం
విమిశ్రయేత్. ఆర్ద్రికస్వరసేనాపి భావయే
చ్ఛోషయే త్పునః, శీతోదకేన తచ్చూర్ణం పిబే
త్ప్రాత ర్ద్వి మాత్రయా. తస్మిన్ జీర్ణేఽన్న
మశ్నీయా ద్యూషై ర్జాంగలజై రసైః, ఈష

దమ్లై స్సలవణై స్సుఖోష్ణై ర్వహ్నిదీపనైః. ఏతేనా
గ్నిశ్చ వర్ధేత బల మారోగ్య మేవ చ, తత్రా
నుపానం శస్తం హి తక్రం వా భోజనే హితమ్.
మందాగ్న్యర్శోవికారేషు వాతశ్లేష్మామయేషు చ.
సర్వాంగశోథరోగేషు శూలగుల్మోదరేషు చ.
ఆమార్శశ్శర్కరాయాంతు విణ్మూత్రానిలరోగిణః.

జెముడు, జిల్లేడు, చిత్రమూలము, ఆముదాలు, ఉప్పుం గలిజేరు, నువ్వులు, ఉత్తరేను, అరంటి, మోదుగు, చింత వీని నన్నిటిని సమభాగములుగ గ్రహించి భస్మము చేసి యొక ప్రస్థ ముభస్మము నొకయాఢకము పరిమితి గలనీటిలోవైచి నాలవ పాలుమిగులునట్లు కాచి వడియంగట్టి యందు ఒక ప్రస్థ ముప్పును వైచి మరలం బొయిమీంద నుడుకం బెట్టి గట్టిపడిన తరువాత దించి చూర్ణముచేసి యందు ఓమము, జీలకఱ్ఱ, సొంటి, పిప్పలి, మిరియాలు, పెద్దజీలకఱ్ఱ, ఇంగువ వీనిని ప్రత్యేక మొక్కొకయఱ పలమును గ్రహించి చూర్ణము చేసి పైచూర్ణములోం గలిపి యమ్లపురసములో భావనచేసి యెండించి భద్రము చేసికొని యాచూర్ణమును చన్నీటితో మాత్ర చేసికొని ప్రతిదిన ముదయకాలమున సేవించు చుండవలయును. ఈమాత్ర జీర్ణించిన పిదపం (అఱగంటతాళి)పప్పుకట్టు,జాంగలీకమాంసము,కొంచెముపులుసు ఉప్పు, యించుక వేడిగలిగి యగ్నిదీపనము లగుపదార్థములను భక్షించు చుండిన, అగ్నిదీప్తి, బలము, ఆరోగ్యము గలిగి సుఖిం

చును. వాతశ్లేష్మరోగములు మందాగ్ని, మూలరోగము, శరీరమంతయుం శోథ (పొడ)రోగము, శూల, గుల్మము, ఆమవాతము, అశ్మరీరోగము మలమూత్రసంబంధము లగురోగములుం గల వారికి ఈయౌషధమును వాడునపుడు భోజనమునందు మజ్జిగను అనుపానముగ నిచ్చినచో నెంతయుం హితముగ నుండును.

ద్వౌ క్షారౌ టంకణం సూతం లవంగం
లవణత్రయమ్, పిప్పలీగంధకం శుంఠీ మరిచం
పలసమ్మితమ్, కర్ష మేకం విషం దత్వా సూక్ష్మ
చూర్ణాని కారయేత్. అర్కదుగ్ధస్య దాతవ్యా
భావనా సప్తవాసరమ్. అథ మూషాగజపుటే
స్వాంగశీతం సముద్ధరేత్, తతో లవంగమరిచం
స్ఫటికానాం పలం పలమ్, సర్వం సమ్మర్ద్య సు
దృఢం దృఢభాండే నిధాపయేత్, తోయం గుం
జాద్వయం ఖాదే ద్భుక్తం ద్రావయతి క్షణాత్.
పునర్భోజనవాంఛాం చ జనయే త్ప్రహరోపరి.
ఆమమాంసం ద్రావయతి శ్లేష్మరోగనికృంతనః.

సజ్జక్షారము, యవక్షారము, వెలిగారము, పాదరసము, సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము, పిప్పళ్లు,గంధకము, సొంటి, మిరియాలు వీనిని ప్రత్యేక మొక్కొక పలము వంతున గ్రహించి యందు ఒకకర్ష మెత్తు నాభిని జేర్చి మెత్తగ చూర్ణము చేసి జిల్లేడుపాలతో నేడు మాఱులు భావన చేసి

యొకమూసలో నుంచి గజపుటము వేసి స్వాంగశీతలముగఁ దీసి చల్లారినపిదప లవంగములు, మిరియాలు, స్ఫటికము వీనినొక్కొకపలముపంతునఁ దీసికొని పైదానిలోఁ గలిపి బాగుగ నూఱి యొకమట్టికుండయందుంచుకొని ప్రతిదినమును రెండుగురివిందగింజల ప్రమాణము నీటితోఁ గలిపికొని సేవించు చుండిన నెట్టిపదార్థములను భుజించినను దక్షణమే జీర్ణమగును. ప్రతియామమునందును భుజింప నిచ్ఛ గలుగు చుండును. శ్లేష్మరోగములను, అజీర్ణ వ్యాధులను నశింపఁ జేయును.

కరకకాయగుణము.

భుక్తేపథ్యాఽభుక్తేపథ్యా భుక్త్వాభుక్తే పథ్యా పథ్యా
జీర్ణేపథ్యాఽజీర్ణేపథ్యా జీర్ణాజీర్ణేపథ్యాపథ్యా.

భుజించి నప్పుడును, భుజింప నప్పుడును, భుజించిన పిదప వాంతియయి నప్పుడును, ఆహారపదార్థములు జీర్ణించి నప్పుడును జీర్ణింప నప్పుడును సగము జీర్ణించినప్పుడును సర్వకాలములయందును కరకకాయ మిక్కిలి పథ్యకరమైనది.

కణాదిచూర్ణము.

కణాసింధుశివావహ్ని చూర్ణముష్ణేన వారిణా,
పీతంప్రాతః క్షుధాంకుర్యాత్ పావకస్యాపిదీపనం.

పిప్పళ్లు, సైంధవలవణము, కరకకాయ, చిత్రమూలము వీనిని చూర్ణము చేసి వేఁడినీటితో ప్రతిదినము ప్రాతఃకాలము భక్షించుచుండిన ఆఁకలిఁబుట్టించి యగ్నిదీప్తిని గలుగఁజేయును.

జీరకాదిచూర్ణము.

జరణరుచకశుంఠీపిప్పలీతీక్ష్ణవేల్లం
సలవణమజమోదాహింగు పథ్యేతికర్షమ్,
పృథగథపలమాత్రం స్యాత్త్రివృచ్చూర్ణమేతత్
జననముదరవహ్నేః పాచనంరోచనంచ. 71

జీలకఱ్ఱ, సౌవర్చలవణము, సొంటి, పిప్పళ్లు, మిరియాలు, వాయువిడంగములు, సైంధవలవణము, అజామోదము (ఓమము) ఇంగువ, కరకకాయ ఈవస్తువులు ఒక్కొక్కకర్షము వంతున గ్రహించి చూర్ణమునుచేసి యందు ఒకపలమెత్తు తెల్లతెగడ చూర్ణమును గలిపి ప్రతిదినము సేవించుచుండిన జఠరాగ్ని, దీప్తి, పాచనము, రుచి వీనిని గలుగఁ జేయును.

హింగ్వష్టకచూర్ణము.

త్రికటుకమజమోదాసైంధవం జీరకేద్వే
సమచరణధృతానా మష్టమోహింగుభాగః,
ప్రథమకబలభుక్తం సర్పిషాచూర్ణమేత
జ్జనయతిజఠరాగ్నిం వాతగుల్మంనిహంతి. 72

సొంటి, పిప్పళ్లు, మిరియాలు, అజామోదము (ఓమము), సైంధవలవణము, నల్ల జీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, ఇంగువ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి భుజించునపుడు వేఁడివేఁడి ప్రథమకబలమునందు నేతితో నాచూర్ణమును గలిపి భుజించిన జఠరాగ్ని దీప్తిగలుగును. వాతగుల్మములు నశించును.

వహ్నినామకరసము.

జాతీజాతం త్రికర్షం మరిచ మపి పలం చార్ధకర్ష
ప్రమాణం గంధం సూతం లవంగం విషమిద
మఖిలం చించణీసస్యతోయే, పిష్ట్వా మాషైక
మాత్రా వితరతి దహనం వహ్నిమాంద్యం చ
సద్యో రోగాఞ్ఛూలానిలాదీన్దహతి కృతగుణో
వహ్నినామా రసోఽయమ్. 73

జాజికాయ మూఁడు కర్షములు, మిరియాలు ఒక పలము, గంధకము, పాదరసము, లవంగములు, నాభి ఇవియొక్కొకటి అర్ధకర్షము వంతునను గ్రహించి చింతాకురసముతో మర్దించి మినపగింజంత మాత్ర చేసికొని ప్రతిదినము సేవించుచుండిన అగ్నిమాంద్యము, శూలము, వాతరోగములను బోఁగొట్టి యగ్నిదీప్తిని గలుగఁ జేయును. ఇయ్యది వహ్నిరస మనఁబడును.

బృహచ్ఛంఖవటి.

స్నుగర్కచించాపామార్గం
రంభాతిలపలాశజాన్,
క్షారాంశ్చ భిష గాదద్యా
త్ప్రత్యేకం పలమాత్రయా. 74
లవణాని పృథ క్పంచ
గ్రాహ్యాణి పలమాత్రయా,

సజ్జికా చ యవక్షారం
టంకణం త్రితయం పలమ్. 75
సర్వం త్రయోదశపలం
సూక్ష్మచూర్ణం విధాపయేత్,
నిమ్బూఫలరసే ప్రస్థ
సమ్మితే తత్పరిక్షిపేత్. 76
తత్ర శంఖస్య శకలం
పలం వహ్నౌ ప్రతాప్యతు,
వారా న్నిర్వాపయే త్సప్త
సర్వం ద్రవతి తద్యథా. 77
నాగరం త్రిపలం గ్రాహ్యం
మరీచం చ పలద్వయమ్,
పిప్పలీ పలమానా స్యా
త్ఫలార్ధం భృష్టహింగుచ. 78
గ్రంథికం చిత్రకం చాపి
యవానీ జీరకం తథా,
జాతీఫలం లవంగం చ
పృథ క్కర్షద్వయోన్మితమ్. 79
రసోగంధో విషం చాపి

టంకణం చ మనశ్శిలా,
ఏతాని కర్షమాత్రాణి
సంచూర్ణ్యైవ విమిశ్రయేత్. 80
శరావార్ధేన చుక్రేణ
సన్నీయ వటికాం చరేత్,
మాషప్రమాణా సా వైద్యై
ర్బృహచ్ఛంఖవటీ స్మృతా. 81
సర్వాజీర్ణప్రశమనీ
సర్వశూలనివారిణీ,
విషూచ్యలసకాదీనాం
సద్యో భవతి నాశినీ. 82

జెముడు, జిల్లేడు, చింత, ఉత్తరేను, అరఁటి, నువ్వులు, మోదుగు, పంచలవణములు ఇవి ప్రత్యేక మొక్కొక పలమును, సజ్జక్షారము, యవక్షారము, వెలిగారము ఇవి యొకపలమును, మొత్తము 13-పలములను చూర్ణము చేసి యొక్క ప్రస్థప్రమాణముగల నిమ్మపండ్లరసములో భావనచేసి యందు శంఖభస్మమును (ఒకపలముశంఖమును దెచ్చి బాగుగ కాల్చి గోమూత్రములోచల్లార్చి, మరలగాల్చుచుఁ జల్లార్చుచు నిట్లు ఏడుమాఱులు చేసిన శంఖముభస్మమగును) వైచి, దానిలో సొంటిమూఁడుపలములు, మిరియాలు రెండుపలములు, పిప్పళ్లు ఒకపలము, వేయించినయింగువఅఱపలము, పిప్పలీమూలము, చిత్రమూలము, ఓమము, జీలకఱ్ఱ, జాజికాయ, లవంగాలు ఇవి ప్రత్యేకముగ రెండేసికర్షములు పాదరసము, గంధకము, నాభి, వెలిగారము, మణిశిల ఇవి ప్రత్యేక మొక్కొక్కకర్షము, వీనిని మెత్తగ చూర్ణముఁ జేసి వైచి బాగుగకలియఁ బెట్టి యర్ధశరావ (సగము మూఁకుడు) ప్రమాణముగలపుల్లప్రబ్బలిరసముఁ బోసి నూఱి మినపగింజంత మాత్రలను జేయవలయును. ఇయ్యది సకలాజీర్ణములు, సమస్తశూలరోగములు, విషూచి, మాంద్యము మున్నగురోగములను దప్పక నివర్తింపఁజేయును.

అగ్నికుమారరసము.

పారదం శుద్ధగంధం చ విషం చేతి త్రిభి స్సమం,
కపర్దం విషతుల్యాంశం తత్తుల్యం స్వర్జికా
కణా. శుంఠీ చాష్టగుణాయుక్తా మరిచం మేల
యే ద్బుధః, మర్దయిత్వా బలే కృత్వా యా
వత్సా కజ్జలప్రభా. జంబీరనీరై ర్దయా చ భావ
నా స్సప్త వై తతః, అర్ద్రికస్య రసేనైవ తత
స్సిద్ధం ద్విగుంజకమ్. రస శ్చాగ్నికుమారోయం
ఆమసంచయజాం రుజమ్, అగ్నిమాంద్య మజీర్ణం
చ నాశయే త్కఫహృత్పరం. 83

పాదరసము, గంధకము, నాభి ఇవి యొక్కొకభాగము, గవ్వభస్మము మూఁడుభాగములు, సజ్జక్షారము, పిప్పళ్లు ఇవి

ఒక్కొక భాగము, సొంటి 8 భాగములు, మిరియములు 8 భాగములు, వీనిని కల్వములో వేసి కాటుకవలె నగునట్లు నూరి నిమ్మపండ్లరసములో నేడుసారులు భావన చేసి పిదప అల్లము రసములో భావనచేసి నూరి రెండుగుంజలప్రమాణము మాత్ర యొనర్చి సేవించిన నజీర్ణరోగములు, అగ్నిమాంద్యము, కఫము వీనిని హరించి శరీరమున నారోగ్యమును గలిగించును.

అగ్నిదీపనవటి.

గంధకం మరీచం శుంఠీ సైంధవం యవజంతవమ్,
నింబూరసేన వటికా చణమాత్రాగ్నిదీపనీ. 84

గంధకము, మిరియాలు, సొంటి, సైంధవలవణము, యవక్షారము, వాయువిడంగములు ఇవి సమానభాగములుగ చూర్ణము చేసి నిమ్మపండ్లరసముతో మర్దనచేసి సెనగగింజంతమాత్ర యొనర్చి సేవించిన అగ్నిదీపనము గలుగును.

మహోదధివటి.

ఏకైకం విషసూతం చ జాతిటంకం ద్వికం ద్వికం
దేవపుష్పం బాణమితం సర్వం సమ్మర్ద్య యత్నతః
మహోదధవటీ నామ నష్ట మగ్నిం ప్రయోజయేత్. 85

నాభి 1 భాగము, పాదరసము 1 భాగము, జాజికాయ 2 భాగములు, వెలిగారము 2 భాగములు, పిప్పళ్లు 3 భాగములు, సొంటి 6 భాగములు, గవ్వభస్మము 6 భాగములు, లవంగములు

5 భాగములు వీనిని చూర్ణముచేసి (నిమ్మపండ్లరసముతో మర్దించి) మాత్రలనుజేసి సేవించిన అగ్నిదీపనము గలుగఁజేయును.

చిత్రకాదిచూర్ణము.

చిత్రకోనాగరం హింగు పిప్పలీమూలపిప్పలీ,
చవ్యాజమోదమరిచం ప్రత్యేకం కర్షసమ్మితమ్ 86
సర్జికా చ యవక్షారః సింధుసౌవర్చలం బిడమ్,
సాముద్రికం రోమకంచకోలమాత్రాణికారయేత్.
ఏకృత్వాకిఽఖిలం చూర్ణం భావయేన్మాతులుంగజైః
రసైర్వాదాడి మైర్వాపి శోషయేదాతపేనవా. 88
తచ్చూర్ణంనాశయేద్గుల్మం గ్రహణీమామజంరుజం,
అగ్నించ కురుతేదీప్తం రుచికృత్కఫనాశనమ్. 89

చిత్రమూలము, సొంటి, ఇంగువ, పిప్పలి, పిప్పలీమూలము, వస, ఓమము, మిరియాలు ఇవిప్రత్యేక మొక్కొకకర్షము వంతునను, సజ్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, సముద్రలవణము, ఉద్భిదలవణము, బిడాలవణము ఇవి ప్రత్యేకమొక్కొక కోలము వంతునను, గ్రహించి చూర్ణముచేసి మాదీఫలరసముతోఁ గాని, దాడిమివిత్తుల రసముతోఁ గాని భావనచేసి యెండలోఁ గాని నీడలోఁ గాని యెండబెట్టి యీచూర్ణముసేవించిన గుల్మము, గ్రహణి, కఫరోగములు వీనినెల్లఁ బోఁగొట్టి అగ్నిదీప్తిని గలుగఁ జేయును.

ఉత్పల, కౌశిక, వేంకట
నరసింహార్యేణ విరచితావివృతిః,
జీయాదారవితారం
హరికృపయాఽజీర్ణమంజర్యాః.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

		ప్రతి 1-కి రూ.	అ.
భగవద్గీతలు,మూలముమాత్రము, చిన్నసైజు	...	0	
” కాలికోబైండు	...	0	
” ఆంధ్రతాత్పర్యసహితము కాలికోబైండు		1	4
” ” చిన్నసైజు	...	0	8
” అనిబిసెంటుగారి ఇంగ్లీషుతర్జుమాతో		0	8
” దత్తోజీపండితవిరచితము, పద్యకావ్యము		0	8
” శ్రీరామచంద్ర సరస్వతీకృత ఆంధ్రటీకాతాత్పర్య సహితము, మతత్రయ భాష్యములనుండి అనేక అంశములిందుచేర్చి శ్లోకానుక్రమణికతో ముద్రింపఁబడినది	...	2	1
” శంకరగీతాభాష్యము, సంస్కృతము		1	0
” రామానుజభాష్యము సంస్కృతము		1	4
శ్రీభగవద్గీతాసార సంకీర్తనలు	...	0	2
రామగీతా, సటీక, చిన్నసైజు	...	0	6
వివేకచూడామణి,మూలముమాత్రము, పాతప్రతి		0	4
డిటో ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
వ్యవహారపంచకము, సాంధ్రతాత్పర్యము	...	0	2
వేదాంతస్తోత్రపంచకము,శ్రీశంకరాచార్యకృతము,ఆంధ్రతాత్పర్యసహితము:—ఇందుఏకశ్లోకి,యతిపంచకము, మనీషాపంచకము, ప్రాతఃస్మరణము మొదలైనవిగలవు.		0	4
శంకరవిజయము, సవ్యాఖ్యానము,నూతనముద్రితము		2	0
సౌందర్యలహరి, ఆంధ్రటీకాతాత్పర్యసహితము		0	4
శాంతివిలాసము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	6
శివగీతా, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...	0	12
శుకాష్టకము ” ”	...	0	2
వాసుదేవమననము, తెనుఁగువచనము	...	0	12

		ప్రతి 1-కి రూ	అ.
మీడేస్తవము, సటీక	...	0	4
యోగప్రదీపిక ” (యోగాసనపటములతో)		2	8

నిషత్తులు ఆంధ్రతాత్పర్యసహితము.—

అమృతబిందూపనిషత్తు, సాంధ్రతాత్పర్యము		0	2
అద్వయతారకోపనిషత్తు	...	0	2
అథర్వశిఖోపనిషత్తు ”	...	0	2
అథర్వశిరోపనిషత్తు ”	...	0	5
ఆత్మబోధోపనిషత్తు ”	...	0	2
ఆరుణేయ్యుపనిషత్తు ”	...	0	3
ఈశావాస్యోపనిషత్తు ”	...	0	4
ఐతరేయోపనిషత్తు ”	...	0	8
కేనోపనిషత్తు ”	...	0	4
కైవల్యోపనిషత్తు ”	...	0	2
కృష్ణోపనిషత్తు ”	...	0	3
గణపతి, దక్షిణామూర్తి, జాబాలి	...	0	3
గర్భోపనిషత్తు ”	...	0	2
తైత్తిరీయోపనిషత్తు,ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహి		3	0
ద్వాదశోపనిషత్తులు, తెనుగువచనము		3	0
నిరాలంబోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము		0	2
ప్రాణాగ్నిహోత్రోపనిషత్తు ”	...	0	3
పరమహంసోపనిషత్తు ”	...	0	4
బ్రహ్మోపనిషత్తు ”	...	0	2
ముక్తికోపనిషత్తు ”	...	0	8
మండలబ్రాహ్మణోపనిషత్తు ”	...	0	3
యోగతత్త్వోపనిషత్తు ”	...	0	3
*వజ్రసూచికోపనిషత్తు ”	...	0	2

	ప్రతి 1-కి రు.	అ.
జాబాల్యుపనిషత్తు, సాంధ్రతాత్పర్యము	0	2
వాసుదేవోపనిషత్తు ,, ...	0	2
శారీరకోపనిషత్తు ,, ...	0	2
స్కాందోపనిషత్తు ,, ...	0	2
సర్వసారోపనిషత్తు ,, ...	0	2

స్తోత్రములు.

ఆదిత్యహృదయము, సటీక ...	0	3
ఇంద్రాక్షీశివకవచము ...	0	2
కృష్ణకర్ణామృతము, ఆంధ్రటీకాపద్యతాత్పర్యసహితము	1	8
శ్రీకృష్ణలీలాతరంగిణి, ఆంధ్రతాత్పర్యవివరణసహితము	1	8
గంగాస్తవరాజము ...	0	1
గంగాలహరి, ఆంధ్రటీకాపద్యతాత్పర్యసహితము	0	2
శ్రీగుణరత్నకోశము, సటీక ...	0	4
త్రైలోక్యమోహనకవచము, త్రిపురసుందరీస్తోత్రము, త్రిపురాస్తవరాజము ...	)	4
దక్షిణామూర్తిస్తోత్రము, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	0	2
దేవీస్తోత్రకదంబము ...	0	6
దేవీమానసికపూజ, చిన్నసైజు ...	0	1
దేవీఖడ్గమాల ,, ...	0	1
నవగ్రహస్తోత్రము ...	0	4
పరమేశ్వరస్తోత్రకదంబము, శుద్ధప్రతి ...	0	6
ప్రశ్నోత్తరరత్నమాల, సటీక ...	0	8
ప్రాతఃస్మరణ, ఆంధ్రతాత్పర్యసహితము ...	0	2
భజగోవిందము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	0	2

వావిళ్ల. రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

END OF TITLE